GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 25-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



### క్రైమ్ మిర్రర్ కథనానికి అధికారుల స్పందన

# సీనియర్ అసిస్టెంట్‌కు మెమో జారీ

**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్)::** మర్రిగూడ ఎంపీడీఓ కార్యాలయంలో విధుల సమయంలో, సీనియర్ అసిస్టెంట్ నిద్రిస్తున్నారంటూ క్రైమ్ మిర్రర్ ప్రచురించిన కథనంపై జిల్లా అధికారులు స్పందించారు. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన అధికారులు, సంబంధిత సీనియర్ అసిస్టెంట్ పి. మురళీధర్‌కు మెమో జారీ చేసి వివరణ కోరారు. సెప్టెంబర్ 23న క్రైమ్ మిర్రర్ ప్రచురితమైన 'ప్రభుత్వ కార్యాలయంలో కునుకు..! గాఢనిద్రల్లో ప్రజా పాలన' కథనాన్ని అధికారులు పరిశీలించిన అనంతరం ఈ చర్యలు చేపట్టారు.

మిగతా 2లో



# ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

- ఆలయ విశిష్టత,స్వామివారి గొప్పతనం ప్రతిబింబించేలా మాస్టర్ ప్లాన్.
- గ్రామసభల తీర్మానాల మేరకే అభివృద్ధి పనులు చేపట్టాలి
- మంత్రి దనసరి ఁ అనసూయ సీతక్క

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పరిసరాల్లోని సహజసిద్ధ వాతావరణాన్ని పరిరక్షిస్తూ, క్షేత్ర విశిష్టత ప్రతిబింబించేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తు ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ఁ గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం మండలంలోని మల్లూరు గ్రామంలో స్వయంగా వెలసిన శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామిని మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో

మిగతా 2లో




2లో

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్)**

మహేశ్వరం మండలం కొంగర ఖుర్ద్-ఎ లో లక్ష్మీ అనే ఓ దళిత ఒంటరి మహిళ తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమి కోసం న్యాయపోరాటం చేస్తోంది. బాధితురాలు లక్ష్మీ తెలిపిన వివరాల ప్రకారం, సుమారు 50-60 ఏళ్ల క్రితం తన తండ్రి సత్యనారాయణకు కొంగర ఖుర్ద్-ఎ లో భూమి లభించింది. ఆ భూమికి సంబంధించిన పాత పత్రాలు తన వద్ద ఉన్నాయి. తండ్రి మృతి చెంది 20 ఏళ్లు అవుతోందని, తాను ఏకైక కుమార్తెనని చెప్పారు. 15 ఏళ్ల క్రితం తండ్రి బ్యాగులో పత్రాలు లభించడంతో రెవెన్యూ అధికారులను, న్యాయస్థానాన్ని ఆశ్రయించగా తనకు అనుకూలంగా తీర్పు వచ్చింది.

# ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్, చేపట్టాల్సిన పనులపై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, దేవాదాయ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులతో ఎవరికీ నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మల్లూరు క్షేత్రంలోని దట్టమైన అడవులు, వందల ఏళ్ల నాటి వృక్షాలు, స్వచ్ఛమైన గాలి, సహజ జలవనరులతో కూడిన ఆహ్లాదకర వాతావరణం ఎంతో అరుదైనదని పేర్కొన్నారు. ఇటువంటి ప్రకృతి సంపదను కొత్తగా నిర్మించలేమని, ఎంత ఖర్చు చేసినా కొనుగోలు చేయలేమని తెలిపారు. ఆలయ పరిసరాల్లోని సహజత్వానికి ఎలాంటి విఘాతం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల అవసరాలు, భవిష్యత్తులో పెరిగే రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, పారిశుద్ధ్యం, విశ్రాంతి ప్రదేశాలు, వాహనాల నిలుపుదల, రాకపోకలకు అనువైన మార్గాలు వంటి సౌకర్యాలకు మాస్టర్ ప్లాన్‌లో ప్రాధాన్యం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ చరిత్ర, పురాణ నేపథ్యం, స్వామివారి విశిష్టతను భక్తులకు తెలియజేసేలా ఆకర్షణీయమైన శిల్పాలు, విగ్రహాలు ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. క్షేత్ర గొప్పతనం ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా ఆధ్యాత్మికత ఉట్టిపడే విధంగా మాస్టర్ ప్లాన్‌ను అద్భుతంగా ఆవిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రకృతి సంపదను కాపాడుతూనే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, మల్లూరు క్షేత్రాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ఆలయ మండపం విస్తరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని, భక్తుల సౌకర్యార్థం వసతి గదులు, కల్యాణ మండపం, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గోశాలకు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి సీతక్క భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.

**గ్రామసభల తీర్మానాల మేరకే అభివృద్ధి పనులు చేపట్టాలి**

గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధికి చెందిన 23 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మంజూరైన చెక్కులను మంత్రి అనసూయ సీతక్క పంపిణీ చేశారు. అనంతరం మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతి, గ్రామాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, పంచాయతీ నిధుల వినియోగంపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో చేపట్టాల్సిన పనులను గ్రామసభల ద్వారా గుర్తించి తీర్మానాలు చేయాలని సూచించారు. పనుల అవసరాన్ని, ప్రాధాన్యతను ప్రజల సమక్షంలో నిర్ణయించాలని, చేపట్టిన పనుల వివరాలను గ్రామసభలకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలకు అత్యవసరమైన పనులకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. తాగునీటి ట్యాంకుల మరమ్మతులు, పైపులైన్ల ఏర్పాటు, ఇతర తాగునీటి పనులను వేగంగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. మిషన్ భగీరథ పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించి తాగునీటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు ఉపయోగపడే పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. వాగులపై చెక్‌డ్యామ్‌లు, వ్యవసాయ కుంటలు, భూగర్భ జలాల పెంపునకు బోరుబావుల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు.

### క్రైమ్ మిర్రర్ కథనానికి అధికారుల స్పందన

# సీనియర్ అసిస్టెంట్‌కు మెమో జారీ




జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నుండి సెప్టెంబర్ 24, 2026న జారీ చేసిన మెమోలో, క్రైమ్ మిర్రర్ కథనాన్ని ప్రస్తావిస్తూ సీనియర్ అసిస్టెంట్ పి. మురళీధర్‌కు సంబంధించిన అంశంపై, వివరణ కోరినట్లు స్పష్టమవుతోంది. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై, సంబంధిత అధికారి నుంచి వివరణ సమర్పించాలని ఆదేశించారు. క్రైమ్ మిర్రర్ కథనం అధికారుల దృష్టికి వెళ్లి, దానిపై అధికారికంగా స్పందన రావడం ద్వారా, ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది విధి నిర్వహణ, ప్రజలకు అందుబాటు, కార్యాలయ పర్యవేక్షణ వంటి అంశాలపై యంత్రాంగం దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వ కార్యాలయంలో, సిబ్బంది విధి నిర్వహణపై ఆరోపణలు రావడంతో క్రైమ్ మిర్రర్ ఈ అంశాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లింది. విధి సమయంలో సిబ్బంది అందుబాటులో ఉండటం, ప్రజల దరఖాస్తులు స్వీకరించడం, ఫైళ్లను పరిశీలించడం, పెండింగ్ పనులను పూర్తి చేయడం వంటి అంశాల్లో బాధ్యతాయుతమైన వ్యవహారం, అవసరమనే విషయాన్ని కథనంలో ప్రస్తావించింది. దీనిపై జిల్లా స్థాయి అధికారులు స్పందించి సంబంధిత ఉద్యోగికి మెమో జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. కేవలం కథనం ప్రచురితమైందనే కారణంతో కాకుండా, అందులో ప్రస్తావించిన అంశాలపై అధికారికంగా వివరణ కోరడం ద్వారా, వాస్తవ పరిస్థితిని తెలుసుకునే దిశగా అధికారులు చర్యలు ప్రారంభించారు. సంబంధిత ఉద్యోగి ఇచ్చే వివరణ, అందుబాటులో ఉన్న కార్యాలయ రికార్డులు, హాజరు వివరాలు తదితర అంశాల ఆధారంగా, తదుపరి చర్యలు ఉండే అవకాశం ఉంది. మెమో ప్రతులను సంబంధిత ఉన్నతాధికారులకు కూడా పంపినట్లుతెలుస్తుంది. ఈ వ్యవహారంపై శాఖాపరమైన దృష్టి ఉన్నదనే విషయాన్ని తెలియజేస్తోంది. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా క్రైమ్ మిర్రర్ ప్రచురించిన కథనానికి అధికార యంత్రాంగం స్పందించి, బాధ్యత వహించాల్సిన సిబ్బందికి మెమో జారీ చేయడం పట్ల స్థానికంగా చర్చ జరుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో విధి నిర్వహణపై వచ్చే ఫిర్యాదులు, ఆరోపణలను అధికారులు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ పరిణామం మరోసారి స్పష్టం చేస్తోంది. క్రైమ్ మిర్రర్ కథనం అనంతరం వెంటనే స్పందించిన అధికారులకు, ప్రజల తరపున అభినందనలు వ్యక్తమవుతున్నాయి. అయితే మెమో జారీతో ప్రక్రియ ముగియకుండా, సంబంధిత వివరణను పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించి, నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగే అవకాశం ఉంది.

**నిఘా వ్యవస్థ నిద్రిస్తే క్రైమ్ మిర్రర్ కాపుగాస్తుంది..**



## ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల పరిధిలోని ఎల్లలగూడెం గ్రామంలో శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన గణనాథుని శోభాయాత్రలో బి ఆర్ ఎస్ మండల నాయకులు మేకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం శోభాయాత్ర ను ప్రారంభించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. దాం రామకృష్ణ డొంకల శేఖర్, లింగస్వామి, తీర్పాటి శ్రీశైలం, దాం నాగరాజ్, తిరుపాటి నాగరాజు, కొమ్ము లింగస్వామి దాం పుషోత్తం, పరమేష్, దాం రమేష్, డొంకల గణేష్, నరసింహ దాం స్వామి, ఋషి పాల్గొన్నారు.

## రావిర్యాల కొంగర ఖుర్దు ఏ లో భూ వివాదం....!

కోర్టు ఉత్తర్వులతో భూమిపైకి వెళ్లేందుకు ప్రయత్నించగా కొంతమంది అడ్డుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. కులం పేరుతో దూషిస్తూ, భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**వక్ఫ్ గెజిట్ పై హైకోర్టులో పిటిషన్:**

కొంగర ఖుర్ద్-ఎ లోని సర్వే నంబర్లు 49, 50, 51, 52, 54, 55, 56, 57,193,194 లలోని 17 ఎకరాల భూమిని 08.02.2007న వెలువడిన వక్ఫ్ గెజిట్ అదనపు నోటిఫికేషన్ లో చేర్చడాన్ని లక్ష్మీ హైకోర్టులో సవాల్ చేశారు. ఈ కేసులో 2026 మే 4న విచారణ జరగ్గా, ఇదే అంశంపై డబ్ల్యూ.పీ.7567/2022 లో 18.07.2024న, అలాగే డబ్ల్యూ.పీ.19341/2024 లో 10.09.2024న హైకోర్టు ఇదే గెజిట్ ను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అయినప్పటికీ తమ భూమిని ఇప్పటికీ నిషేధిత జాబితా (22-ఏ)లోనే ఉంచారని తెలిపారు.

**అధికారులు స్పందించాలని డిమాండ్:**

తన కుటుంబం దళిత వర్గానికి చెందినదని, వెనుక ఎవరూ లేరనే ఉద్దేశంతోనే తన భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని లక్ష్మీ కన్నీటి పర్యంతమయ్యారు. హైకోర్టు తీర్పులు ఇచ్చినా అధికారులు అమలు చేయకపోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె కోరుతున్నారు.



# విద్యుత్ కోసం పోరాడితే అరెస్టులా..?

### పలిమేలలో బీఆర్ఎస్ ఆగ్రహం

**పలిమేల, క్రైమ్ మిర్రర్ పలిమెల ప్రతినిధి:** విద్యుత్ సమస్యలపై ప్రశ్నిస్తూ, ప్రజల సమస్యల కోసం నిరసన కార్యక్రమాల్లో పాల్గొనే బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పలిమేల మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆలం సత్యనారాయణ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పవర్ ప్లాంట్ల ముట్టడి కార్యక్రమంలో భాగంగా పలిమేల మండలం నుంచి కార్యక్రమానికి వెళ్లకుండా పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారని ఆయన తెలిపారు. ముందస్తుగా అరెస్టయిన వారిలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు, పంకెన గ్రామ ఉపసర్పంచ్ మేకల రాజక్క, పంకెన బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి, సీనియర్ నాయకుడు పాగె కిష్టయ్య, వార్డు సభ్యుడు ఎండీ దస్తగిరి, బీఆర్ఎస్ యూత్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు ఎర్ని సుధాకర్ ఉన్నారని తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగబద్ధంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, నిరసన కార్యక్రమాల్లో పాల్గొనకుండా ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని ఆలం సత్యనారాయణ అన్నారు. రాజకీయ ఆదేశాల మేరకే పోలీసులు ఇలా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇకనైనా ముందస్తు అరెస్టుల విధానాన్ని మార్చుకుని ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని కోరారు. దఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రజల తరఫున పోరాడుతున్నారని ఆయన అన్నారు. అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరని, మరింత ఉత్సాహంతో నాయకులు,



కార్యకర్తలు ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తారని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు. దగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేదని, ప్రస్తుతం విద్యుత్ కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆలం సత్యనారాయణ ఆరోపించారు. విద్యుత్ కోతల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. పలిమేల మండలానికి విద్యుత్ సరఫరా మెరుగుపరిచే అంశంపై దృష్టి సారించాలని, అరెస్టులపై చూపుతున్న శ్రద్ధను విద్యుత్ సమస్యల పరిష్కారంపై పెట్టాలని ఆయన కోరారు. రైతులు, ప్రజలకు నిరంతర విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారంలో జాప్యం వద్దు

### బాధితులకు పరిహారం సకాలంలో అందించాలి

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 24:** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు ప్రభుత్వం అందించే పరిహారం సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్‌తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో చైర్మన్ సమీక్ష నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీల భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, రోస్టర్ పాయింట్లు, బ్యాక్‌లాగ్ ఖాళీలు, సబ్‌ప్లాన్ నిధులు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై శాఖల వారీగా సమీక్షించారు. అట్రాసిటీ కేసుల దర్యాప్తు, విచారణలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని, బాధితులకు పరిహారం త్వరగా అందించాలని సూచించారు. అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఔట్‌సోర్సింగ్ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీలకు వారి కోటా మేరకు ప్రాధాన్యత కల్పించాలని, బ్యాక్‌లాగ్ ఖాళీలను త్వరితగతిన భర్తీ చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసమే వినియోగించాలని స్పష్టం చేశారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, యూనిఫామ్స్, పుస్తకాలు, మౌలిక వసతులు, స్కాలర్‌షిప్‌లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. 109 మంది బాధితులకు రూ.1.70 కోట్ల పరిహారం జనవరి 2026 నుంచి ఆగస్టు 31 వరకు జిల్లాలో 109 మంది అట్రాసిటీ బాధితులకు రూ.1.70 కోట్ల పరిహారం అందించినట్లు కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. వీరిలో 88 మంది ఎస్సీలు, 21 మంది ఎస్టీలు ఉన్నారని వివరించారు. మరో 119 పెండింగ్ కేసులకు సంబంధించి రూ.1.82 కోట్ల పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఎస్పీ పరితోష్ పంకజ్





మాట్లాడుతూ జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నిర్ణీత సమయంలో చార్జిషీట్లు దాఖలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్సీ, ఎస్టీల నుంచి వివిధ సమస్యలపై కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య వినతులను స్వీకరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండు, కమిషన్ సభ్యులు జిల్లా శంకర్, రాంబాబు నాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి అఖిలేష్ రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి రామేశ్వరి దేవి, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో పోషణ మాసం వేడుకలు ఘనంగా జరిగాయి.



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్)** తల్లులు తీసుకోవాల్సిన సమతుల ఆహారం, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించి, పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. దతల్లుల కోసం క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు వి. రమాదేవి, ఎస్. రమాదేవి, స్వప్న, జలజ, ఏఎన్ఎం బుజ్జమ్మ, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## భారత ప్రధాని మోదీ నీతి పాలనతో మన దేశం విశ్వ గురువుగా మారుతుంది.

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :**భాజపా ఎండోమెంట్ సేల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్ నరేష్ కుమార్.... సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం.. శంకర్పల్లి మున్సిపల్. 24. ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీ నీటి పాలనతో మన దేశం విశ్వ గురువుగా మారుతుందని శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు భాజపా ఎండోమెంట్ సేల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ మరకతశలింగ నామకరణ భక్తులు ఆర్ నరేష్ కుమార్ పేర్కొన్నారు. వినాయక చవితి నవరాత్రుల సందర్భాన్ని పురస్కరించుకొని నిమజ్జనం సందర్భంగా గురువారం నాడు శంకర్పల్లి చౌరస్తాలోని విజయ పాల షాపు వద్ద 500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ భక్తి భావనతో ఆధ్యాత్మిక చింతనతో వేదమంత్రాలతో వినాయక చవితి నవరాత్రుల పూజలను భక్తులు ఘనంగా జరుపుకున్నారని వారందరికీ వినాయకుని ఆశీర్వాదం తప్పకుండా లభిస్తుంది అన్నారు. ఈరోజు దేశమంతటా భక్తి భావం వెల్లి విరుస్తుందని దీనికంతటికి అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం ప్రధానమంత్రి మోడీ తీసుకున్న దైవ నిర్ణయం ఒక కారణమని నరేష్ కుమార్ కొనియాడారు ప్రతి యువత స్వామి వివేకానందుని చత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకొని హిందూ హైందవ జాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి అన్నారు. శంకర్పల్లి మున్సిపల్ బిజెపి అధ్యక్షులు చెందిప్ప దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంత భారీగా అన్న ప్రసాద వితరణ చేసిన నరేష్ కుమార్ ను సహకరించిన నోముల వెంకటేశంను అభినందించారు. నరేష్ కుమార్ చేస్తున్న సమాజ సేవలు ఆలయాల పునర్నిర్మాణ సేవలు చాలా గొప్పవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ సభ్యులు మురళి కృష్ణ వరకవి మధు విజయ్ నంద వెంకటయ్య శేఖర్ అనురాధ గౌడ్ ఫౌండేషన్ అభిమానులు పాల్గొన్నారు



# 45వ వార్డులోజాతీయ పోషణ మాసంలో భాగంగా పోషణ మరియు శిశు సంరక్షణపై క్విజ్

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** ఐసీడీఎస్ ప్రాజెక్టు జగిత్యాల అర్బన్ 2 సెక్టార్ లో 45వ వార్డులో వార్డు కౌన్సిలర్ గట్టపెల్లి మానస జ్ఞానేశ్వర్ అధ్యక్షతన సూపర్ విసోర్ ఆధ్వర్యంలో జాతీయ పోషణ మాసం లో భాగంగా పిల్లలు తల్లులు సంరక్షణ సమాజ సభ్యులకు పోషకాహారం ,పిల్లల సంరక్షణ ఆహారం ఆరోగ్యం పిల్లల పెరుగుదల పోషణ మరియు శిశు సంరక్షణ పై క్విజ్ పోటీలు తల్లులకు నిర్వహించడము జరిగినది ఈ కార్యక్రమంలో అంగన్వాడీల ద్వారా అందించే సేవలు మరియు వారు తీసుకోవలసిన ఆహార పదార్థాలు తల్లిపాలు ముర్రుపాలు పిల్లల అభివృద్ధిపై పరిసరాల పరిశుభ్రత పోషకాహారము పిల్లల యొక్క భద్రత పిల్లలకు తల్లులకు రక్తహీనత నివారణకు ఆహార వైవిధ్యాలపై పిల్లల పోషణ,పెరుగుదల మరియు అభివృద్ధిలో తల్లిదండ్రుల యొక్క పాత్ర ఇలాంటి ప్రశ్నల ద్వారా తల్లులకు క్విజ్ పోటీ నిర్వహించి వారిలో మన ప్రశ్నలకు సమాధానాలు కరెక్ట్ గా చెప్పినవారికి వార్డు కౌన్సిలర్ చేతుల మీదుగా ప్రథమ ద్వితీయ తృతీయ పోస్ శ్రీదేవి,గట్టపెల్లి తుక్కవ్వ, తు ది గాని సుజాత బహుమతులు అందించడము జరిగినది పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా 45వ వార్డు కౌన్సిలర్ గారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టికాహారము ఆరోగ్యము పరిసరాల పరిశుభ్రత తల్లులు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవన్నీ కూడా అందరూ తల్లులు పాటించ వలెనని




బాలమృతం,ఎగ్స్ ప్రతి నెలలో అంగన్వాడి కేంద్రానికి వచ్చి తీసుకొనవలసినదిగా అంగన్వాడీ లో ఇచ్చే ఒకపూట సంపూర్ణ ఆహారం తీసుకొనవలెనని తల్లులకు అవగాహన కలిగించడం జరిగినది తల్లులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో 45 వ వార్డు కౌన్సిలర్ గట్టపెల్లి మానస జ్ఞానేశ్వర్ ఆర్పీ నవ్య సూపర్వైజర్ మమత వార్డ్ ఆఫీసర్ రాకేష్ గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు అంగన్వాడీ టీచర్ రాధిక ఆయా పాల్గొన్నారు.

# సామాజిక సేవలో విద్యార్థులే ముందుండాలి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కల్వకుర్తిలో గురువారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ పాపయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ్ ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. మహాత్మా గాంధీ శతజయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24న ఎన్ఎస్ఎస్ ప్రారంభమైందని తెలిపారు. “నా కోసం కాదు.. నీ కోసం” అనే నినాదంతో జాతీయ సేవా పథకం పనిచేస్తుందని పేర్కొన్నారు..ఎన్ఎస్ఎస్ లోగో ఒడిశాలోని కోణార్క్ సూర్య దేవాలయ రథచక్రం ఆధారంగా రూపొందించబడిందని, ఇది నిరంతర సామాజిక సేవకు, కాలచక్రానికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. విద్యార్థులు తరగతి గదులకే పరిమితం కాకుండా స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజంలోని సమస్యలను అర్థం చేసుకోవడం ఎన్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి వాలంటీర్ విద్యా సంవత్సరంలో కనీసం 120 గంటలు సమాజ




సేవలో పాల్గొనాల్సి ఉంటుందని చెప్పారు. దత్తత గ్రామాల్లో ఏడు రోజులపాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహించి పారిశుద్ధ్యం, మొక్కలు నాటడం, అక్షరాస్యత ప్రచారం, రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్, విపత్తు నిర్వహణ వంటి కార్యక్రమాలను చేపట్టాలని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ గౌడ్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, జగదీశ్వర్ రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా పూజాలందుకున్న ఘననాథుడు



**దోమ (క్రైమ్ మిర్రర్):** దోమ మండల కేంద్రంలో గురువారం జరిగిన ఘననాథుడు పూజలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. దోమలోని శివాలయం ఆవరణలోనీ వినాయకుడికి మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి దుంపతుల ద్వారా అర్చకులు శేషాద్రి రావు పూజలు చేయించారు. కుదురుమళ్ళ అరుణ్ తరుణ్ కుమార్ రెడ్డి లు చేయించిన అన్న ప్రసాదం లో భక్తులు పాల్గొన్నారు గణేషుడిని స్థానిక సర్పంచ్ శివ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య, పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాషా, వార్డ్ సభ్యులు మైను, హరే కృష్ణ కమిటీ నిర్వాహకులు, యువకులు, గ్రామ పెద్దలు మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## ఎల్వర్తి లో ఘనంగా మదర్ తెరిసా యువజన సంఘం వినాయక నిమజ్జనం

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండలం ఎల్వర్తి గ్రామంలో బుధవారం సాయంత్రం మదర్ తెరిసా యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ నిమజ్జన వేడుకలో గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలువర్తి గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి పాపారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత ఐక్యతతో ముందుకు సాగుతూ గ్రామంలో ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు కావాలని సూచించారు. అనంతరం వినాయకుడి విగ్రహాన్ని భక్తుల నినాదాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాదగిరి, శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాంత్ రెడ్డి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేయాలి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:**కల్వకుర్తి ప్రాజెక్టు పరిధిలోని కల్వకుర్తి మండలంలో తొమ్మిదో పోషణ మాసం సందర్భంగా మండల స్థాయి కన్వర్జెన్సీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సమావేశంలో పోషణ మాసం కార్యక్రమాల నిర్వహణ, వాటి ఆవశ్యకత, ప్రజల్లో పోషణపై అవగాహన కల్పించడం, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు సమతుల్య ఆహారం, ఆరోగ్యం, పోషకాహారం ప్రాధాన్యతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషణకు సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు..తొమ్మిదో పోషణ మాసం కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయం, పరస్పర సహకారం ఎంతో అవసరమని సమావేశంలో పేర్కొన్నారు. అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పనిచేసి పోషణ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గీత, సీడీపీవో భాగ్యమ్మ, జిల్లా కోఆర్డినేటర్ విజ్ఞాన్, సూపర్‌వైజర్లు వనజ, జ్యోతి, సరిత, హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రమోద్, శార తదితరులు పాల్గొన్నారు.





## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక భరోసా

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలానికి చెందిన గుద్దేటి సరిత ఎంబీబీఎస్‌లో సీటు సాధించడంతో ఆమె చదువు ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల వెంకటేష్ స్పందించారు. విద్యార్థిని వైద్య విద్యను కొనసాగించేందుకు తనవంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించిన ఉప్పల వెంకటేష్, సరిత చదువుకు అవసరమైన సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. దీంతో విద్యార్థిని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తండ్రి గుద్దేటి శేఖర్‌తో పాటు పూరి రమేష్, కానుగుల జోగయ్య, చలి చీమల నిరంజన్, జంగిలి ఆనంద్, శివ, తెలగమల్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## డిజెఎఫ్ మహాసభలకు బీజేపీ నేత ఎడ్ల రమేష్ కి ఆహ్వానం

**7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలు**

**డిజెఎఫ్ కృషిని అభినందించిన ఎడ్ల రమేష్**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 24:** అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరం (డిజెఎఫ్) 11వ రాష్ట్ర మహాసభలకు హాజరు కావాలని బీజేపీ రాష్ట్ర నేత ఎడ్ల రమేష్ ని డిజెఎఫ్ నాయకులు ఆహ్వానించారు. బీరంగూడ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మహాసభల కరపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం డిజెఎఫ్ నాయకులు చేస్తున్న కృషిని అభినందించారు. అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న డిజెఎఫ్ రాష్ట్ర మహాసభలకు హాజరవుతానని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న దళిత జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయడం అభినందనీయమన్నారు. దళితుల జీవితాల్లో విద్య కీలకమైన మార్పును తీసుకువస్తుందని పేర్కొన్న ఆయన, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని డిజెఎఫ్ నాయకులకు సూచించారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు మీనంపల్లి కిషన్ రావు, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలి

- జీ-రామ్‌జీ పథకంతో గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి
- పథకం విధివిధానాలను క్షుణ్ణంగా తెలుసుకొని పారదర్శకంగా పనులు చేపట్టాలి
- గ్రామ అవసరాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్‌కర్నూల్ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో నూతనంగా అమలు చేస్తున్న విక్షిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవిక మిషన్--జీ రామ్‌జీ పథకం ద్వారా చేపట్టనున్న నూతన పనులు, వాటి విధివిధానాలు,వికసిత్ గ్రామ్ పంచాయతీ ప్రణాళికలపై గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో శిక్షణా అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ముఖ్యఅతిథిగా హాజరై సర్పంచ్‌లకు పథకం అమలు తీరుపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత ఆస్తులు, మౌలిక వసతులు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పథకం ద్వారా పనులను చేపట్టాలని సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో ప్రజలకు అత్యంత అవసరమైన పనులను గుర్తించి, వాటికి ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. జీ-రామ్‌జీ పథకం కింద చేపట్టే పనుల విషయంలో సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులు పథకం మార్గదర్శకాలు, నిబంధనలను పూర్తిగా తెలుసుకోవాలని, ఈ పథకం ద్వారా గ్రామంలో 375 రకాల పనులు చేపట్టేందుకు వీలుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి పనులను చేపట్టరాదని, ప్రతి పని నిర్దేశించిన విధివిధానాల ప్రకారమే కొనసాగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి పనులను ఎంపిక చేయాలని తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, నీటి సంరక్షణ, గ్రామీణ మౌలిక వసతులు, సహజ వనరుల అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించిన అవసరాలను పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చేపట్టే ప్రతి పని నాణ్యతా ప్రమాణాలతో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని,. పనుల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. పనులు పూర్తయిన తర్వాత కూడా వాటి ప్రయోజనం గ్రామ ప్రజలకు దీర్ఘకాలం అందేలా శాశ్వత ప్రాతిపదికన పనులను చేపట్టాలని కలెక్టర్ అన్నారు ప్రతి దశలో పారదర్శకత పాటించాలని, పనుల వివరాలు, ఖర్చులు, పురోగతి తదితర అంశాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని తెలిపారు. ప్రజలకు సమాచారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పథకం కింద మంజూరయ్యే నిధులను నిర్దేశిత నిబంధనల ప్రకారం మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన వారికి ఉపాధి అవకాశాలు కల్పించేలా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. స్థానికంగా అందుబాటులో ఉన్న మానవ వనరులను సద్వినియోగం చేసుకుంటూ, గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు. పథకం అమలుకు సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, గ్రామస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని, పథకం అమలులో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని, జీ-రామ్‌జీ పథకం లక్ష్యాలను సాధించేలా ప్రతి గ్రామపంచాయతీ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. అనంతరం పథకం అమలు విధానం, పనుల ఎంపిక, ఆమోద ప్రక్రియ, పనుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులు సర్పంచ్‌లకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిపిఓ శ్రీరాములు, అదనపు డిఆర్డిఓ రాజేశ్వరి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి యశ్వంత్ రావు ,జిల్లాలోని 460 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆమనగల్లులో జోనల్ స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం



**200 మంది విద్యార్థులతో అండర్--14, అండర్--17 ఎస్ జి ఎఫ్ ఐ పోటీలు**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్ జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రాంగణంలో 70వ ఎస్‌జీఎఫ్ఐ జోనల్ స్థాయి అండర్--14, అండర్--17 వాలీబాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు మండలాల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి పాండు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం అలవడుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభను చాటాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ ఎన్. పత్యా నాయక్, వైస్ చైర్మన్ గీతా ఆచారి, సీఐ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పాపిశెట్టి రాము, వెంకటయ్య, ఎస్ఐ, ఎస్‌జీఎఫ్ జోనల్ సెక్రటరీ పాండు, అల్లాజి, మహమూద్ తదితరులు హాజరయ్యారు. అలాగే లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, వాసవి క్లబ్ సభ్యులు, నాలుగు మండలాల పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఌఈ పోటీల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):**తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన గాజులపల్లి సత్యమ్మ మృతి చెందింది. ఆమె కుటుంబాన్ని తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి గురువారం పరామర్శించి రూ.4,000, ఆర్థిక సంఘం అందజేశారు. అదేవిధంగా పడకల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ జల్లెల శ్రీశైలం రూ.2,000 ఆర్థిక సహాయం అందించారు. మొత్తం రూ.6,000 ఆర్థిక సాయం అందించి కుటుంబానికి భరోసా కల్పించారు. సత్యమ్మ మృతి విషయం జల్లెల శ్రీశైలం, జోగు రమేష్ ద్వారా తెలుసుకున్న కాసు శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పడకల్ గ్రామ మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, మాజీ డిప్యూటీ సర్పంచ్ జల్లెల శ్రీశైలం, వార్డు సభ్యులు చెవిటి విజయ్ కుమార్, బండగల చంద్రయ్య, విమల రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బర్ల చెన్నయ్య, మాజీ వార్డు సభ్యులు ఎల్లయ్య, చెన్నకేష్టి, మల్లేష్, నరేష్, మహేష్, సత్తి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ తలకొండపల్లి అధ్యక్షుడు నీలకంఠ పాండు జన్మదిన వేడుకలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** భారతీయ జనతా పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షుడు నీలకంఠ పాండు జన్మదిన వేడుకలను గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నీలకంఠ పాండుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నీలకంఠ పాండు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. తలకొండపల్లి మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు ఆయన నాయకత్వంలో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై నీలకంఠ పాండుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యుత్ కోతలపై గళమెత్తిన బీఆర్ఎస్..!!

**- మహాదేవపూర్‌లో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు..**

**- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారంటూ ఆగ్రహం**

**- విద్యుత్ సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** కరెంటు కోతలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం మహాదేవపూర్ మండలంలో రాజకీయ చర్చకు దారితీసింది. విద్యుత్ సమస్యలపై ప్రశ్నించే గొంతును అరెస్టులతో అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా పవర్ ప్లాంట్ల ముట్టడికి పార్టీ శ్రేణులు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ ముందస్తు అరెస్టులు చోటుచేసుకున్నాయి.

### రైతులకు 24 గంటల కరెంటు ఏదీ?

రైతులకు 24 గంటల పాటు నిరంతర, నాణ్యమైన విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కరెంటు కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చేతికొచ్చిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు.

### కేసీఆర్ పాలనలో మిగులు విద్యుత్

కేసీఆర్ పాలనలో తెలంగాణలో రైతులకు నిరంతర విద్యుత్ అందడంతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపించేదని వారు పేర్కొన్నారు. మిగులు విద్యుత్ కలిగిన రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో ప్రస్తుతం కరెంటు కోతలు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు.

### బొగ్గు కొరత పేరుతో సాకులు..

విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్న ప్లాంట్లు, అవసరమైన మౌలిక వసతులు ఉన్నప్పటికీ బొగ్గు నిల్వలు సరిపోవడం లేదంటూ ప్రభుత్వం సాకులు చెబుతోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఖరీఫ్ పంటలకు సరిపడా నీరు అందుబాటులో ఉన్నప్పటికీ విద్యుత్ కొరతతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు.

### కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలి

ప్రజలు అధికారాన్ని రైతుల సంక్షేమం కోసం ఇచ్చారని, రైతులను ఇబ్బందులకు గురిచేయడానికి కాదని కాంగ్రెస్ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. మహాదేవపూర్ మండలంలో ముందస్తుగా అరెస్టైన వారిలో బీఆర్ఎస్ నాయకులు శ్రీపతిబాపు, కేదారి గీత, అలీం ఖాన్, కూరతోట శ్రీహరి, చిల్ల కుమార్, వెన్నంపల్లి మహేష్, రెవెల్లి రాజశేఖర్, ఇస్తియాక్, కడారీ రమేష్ తదితరులు ఉన్నారు.

# మైనింగ్ ముప్పు నుంచి ఆకుతోటపల్లిని కాపాడండి...

**పశువులు, పర్యావరణానికి ముప్పుగా మారిన మైనింగ్**

**ప్రజాభిప్రాయం లేకుండా మైనింగ్ అనుమతులా..?**

**ఆకుతోటపల్లిలో మైనింగ్‌పై భగ్గుమన్న నిరసన**

**క్రషర్ అనుమతులు రద్దు చేయాలంటూ గొర్రెలు, మేకల పెంపకదార్ల నిరాహార దీక్ష**




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో మైనింగ్, క్రషర్‌కు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గొర్రెలు, మేకల పెంపకదార్ల సంఘం ఆమనగల్లు మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎంపీఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ అమీర్‌పేట మల్లేష్ హాజరై నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆకుతోటపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 32, 34లో మైనింగ్, క్రషర్‌కు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మైనింగ్‌కు అనుమతులు ఇవ్వడం సరికాదన్నారు. మైనింగ్ కార్యకలాపాల వల్ల గొర్రెలు, మేకలతో పాటు ఇతర జీవరాశులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్రషర్ నుంచి వెలువడే దుమ్ము, ధూళి గాలిలో కలవడం వల్ల ప్రజలకు శ్వాసకోశ సంబంధిత సమస్యలు, సిలికోసిస్, క్షయ వంటి అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా మైనింగ్, క్రషర్ కార్యకలాపాలతో శబ్ద కాలుష్యం, నీటి కాలుష్యం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. తాగునీటి వనరులు కలుషితం కావడంతో పాటు జల వనరులు దెబ్బతింటాయని పేర్కొన్నారు. వన్యప్రాణులు తమ ఆవాసాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని, వ్యవసాయ భూములు దెబ్బతిని సాగుకు పనికిరాకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. మైనింగ్ కోసం చేపట్టే బ్లాస్టింగ్ కారణంగా సమీపంలోని ఇళ్లు, పంట పొలాలు దెబ్బతినే అవకాశం ఉందని, దీనివల్ల పంట నష్టం, ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. వన్యప్రాణులు ఆవాసాలను కోల్పోయి పంట పొలాలు, ఇళ్ల వైపు రావడం వల్ల కూడా ప్రజలకు, రైతులకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కాస మల్లేష్, మండల గౌరవ అధ్యక్షులు నిట్ట నారాయణ, మండల కార్యదర్శి నిట్ట కొండల్, మండల కమిటీ సభ్యులు కృష్ణయ్య, వెంకటయ్య, బీరయ్య, సాయిలు, జంగయ్య, సోమయ్య, కృష్ణ, వెంకటయ్య, యాదగిరి, అశోక్, రమేష్, నరసింహ, మహేష్, చంద్రయ్య, రామస్వామి, సత్తయ్య, నారయ్య, శేఖర్, ఈదమయ్య తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ లో సరికొత్త లెక్సస్ ఈఎస్ 350హ్ ఆవిష్కరణ...

ప్రారంభ ధర రూ.66.10 లక్షలు...




క్రైమ్ మిర్రర్ మాదాపూర్ : లగ్జరీ కార్ల ప్రియులకు శుభవార్త.. ప్రముఖ లగ్జరీ కార్ల బ్రాండ్ లెక్సస్ ఇండియా లి తన అత్యాధునిక సెడాన్ లిసరికొత్త లెక్సస్ ఈఎస్ 350హ్ ను హైదరాబాద్ మార్కెట్లోకి విడుదల చేసింది. నగరంలోని ది వెస్టిన్ హైదరాబాద్ లో నిర్వహించిన గ్రాండ్ లాంచ్ ఈవెంట్ లో లెక్సస్ ఇండియా జోనల్ హెడ్స్ ఆశిష్ సాన్, మను శర్మ, లెక్సస్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ హర్షవర్ధన్, డైరెక్టర్ నిహారిక లు పాల్గొని కొత్త మోడల్ ను ఆవిష్కరించారు.ధర మరియు ఫీచర్లు: కొత్త లెక్సస్ ఈఎస్ 350హ్ ఎక్స్-షోరూం ధర రూ. 66.10 లక్షల నుండి ప్రారంభమవుతుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఈ లగ్జరీ సెడాన్ లో2.5 లీటర్ సెల్ఫ్-ఛార్జింగ్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ పవర్‌ట్రెయిన్ తో రూపొందించబడింది. మెరుగైన పనితీరు, అత్యధిక ఇంధన సామర్థ్యం, విలాసవంతమైన సౌకర్యం, అత్యాధునిక సాంకేతికత మరియు లెక్సస్ ప్రత్యేకమైన క్రాఫ్ట్ మన్ షిప్ ఈ కారు ప్రత్యేకత.వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా లగ్జరీ ఇంటీరియర్, ప్రీమియం కంఫర్ట్, స్మూత్ డ్రైవింగ్ ఎక్స్ పీరియన్స్ అందించేలా ఈ మోడల్ ను తీర్చిదిద్దారు. అంతేకాకుండా ఈ మోడల్ పూర్తి ఎలక్ట్రిక్ వెర్షన్ లో కూడా అందుబాటులోకి రానున్నట్లు కంపెనీ వెల్లడించింది. టెస్ట్ డ్రైవ్ మరియు ఇతర వివరాల కోసం జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీహిల్స్ లోని లెక్సస్ హైదరాబాద్ షోరూంను సంప్రదించవచ్చు.



# అజిలాపూర్ విద్యుత్ సమస్యల పరిష్కారానికి సర్పంచ్ వినతి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(వెల్దండ): అజిలాపూర్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ సిద్ధగోని రమేష్ గౌడ్ గురువారం వెల్దండ విద్యుత్ శాఖ ఏఈని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్య తీవ్రంగా ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు, 20 విద్యుత్ స్తంభాలు మంజూరు చేయాలని సర్పంచ్ కోరారు. అదేవిధంగా గ్రామంలో విద్యుత్ దీపాలు నిరంతరం వెలుగుతుండటంతో ఏర్పడుతున్న సమస్యను పరిష్కరించేందుకు థర్డ్ వైర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం అజిలాపూర్ గ్రామానికి మాడుగుల మండలం ఇరవై గ్రామపంచాయతీ నుంచి, వెల్దండ మండలం భైరాపూర్ నుంచి విద్యుత్ సరఫరా జరుగుతుండటంతో తరచూ ఇబ్బందులు తలెత్తుతున్నాయని సర్పంచ్ వివరించారు. భైరాపూర్ నుంచి అజిలాపూర్ గ్రామానికి పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ తరఫున అందించిన వినతిపత్రంపై విద్యుత్ ఏఈ సానుకూలంగా స్పందిస్తూ, అతి త్వరలో గ్రామంలో విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# దోమలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

దోమ ( క్రైమ్ మిర్రర్): దోమ మండల కేంద్రంలోని బీసీ కాలిని పండుగల సాయన్న అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా గణపతి పూజలు నిర్వహించారు వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించిన నాటి నుంచి నిమర్జనం వరకు అంగరంగ వైభవంగా అర్చకులు జోషి గణేష్ తో పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు మహిళలు భక్తి గీతాలు ఆలపిస్తూ గణేశుడి పై భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి, భీమయ్య, బోయిని వెంకటేష్, హరిబాబు, వెంకటేష్, ప్రేమ కుమార్, శ్రీశైలం, అసోసియేషన్ యువత మరియు పండుగల సాయన్న అసోసియేషన్ కమిటీ సభ్యులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.



# జైపూర్‌లో ఎస్సీ వసతి గృహానికి మంత్రి వివేక్ శంకుస్థాపన



విద్యా సంక్షేమానికి ప్రభుత్వ పెద్దపీట: రూ.1.81 కోట్ల సి.ఎస్.ఆర్. నిధులతో భవన నిర్మాణం

మంచిర్యాల సెప్టెంబర్ 24 (క్రైమ్ మిర్రర్): విద్యారంగ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలో రూ. 1.81 కోట్ల సి.ఎస్.ఆర్. నిధులతో నిర్మించనున్న షెడ్యూల్డ్ కులాల సంక్షేమ వసతి గృహ నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యార్థం నాణ్యమైన వసతులతో హాస్టళ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. చెన్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 2 కోట్లు, జూనియర్ కళాశాలలో రూ. 1.50 కోట్లతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు.

### రూ.200 కోట్లతో సమీకృత పాఠశాల

జైపూర్ మండలం సోమనపల్లి గ్రామంలో రూ.200 కోట్ల వ్యయంతో 2,500 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల' నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చెన్నూర్ ప్రాంతంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, కోటపల్లి మండలంలో ఎస్సీ సంక్షేమ వసతి గృహం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు.



### విదేశాల్లో ఉపాధి.. పుష్కరాలకు రూ.70 కోట్లు

మందమర్రి ప్రాంతంలో సింగరేణి సంస్థ సమన్వయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు. సింగరేణి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ద్వారా యువతకు జర్మన్ భాషలో శిక్షణ ఇప్పించి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రజల సంక్షేమం కోసం మందమర్రిలో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, చెన్నూర్‌లోని 100 పడకల ఆసుపత్రి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అలాగే రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రూ.70 కోట్లతో పుష్కర ఘాట్లను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు.

### కేజీబీవీ సందర్శన

కార్యక్రమానికి ముందు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంత్రి సందర్శించారు. విద్యాబోధన, వసతులను పరిశీలించి ఇంటర్మీడియట్ విద్యార్థినులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, బూట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎ.భాస్కర్, ఎస్సీ అభివృద్ధి శాఖ ఉపసంచాలకుడు చాతరాజుల దుర్గాప్రసాద్, తహసీల్దార్ వనజారెడ్డి, ఎంపీడీవో శ్రీపతి బాపు, చెన్నూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తివారి తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# న్యూ హాఫీస్ పెట్ ప్రేమ్ నగర్ లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీస్ పెట్ ప్రేమనగర్ బి, బ్లాక్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు , మరియు సరిత డా. రమేష్ . భారతి వెంకటేష్ యాదవ్ . స్రవంతి విజయ్ . పవన్ కుమార్. రూపా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. మంగ అంజన్న. ప్రభావతి సింహాచలం. రామ అనిల్. కమిటీ వారు పాల్గొన్నారు



# రాజకీయాలతో పాటు సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న సత్యనారాయణ



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** మల్కాజ్గిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ లోని రాజకీయాలతో పాటు సామాజిక సేవకు ప్రాధాన్యమిస్తూ పేదలు, విద్యార్థులు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు తన వంతు సహకారం అందిస్తున్నారు మల్కాజ్గిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ లోని జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్‌కు చెందిన సిద్ధమ్మ, సత్యనారాయణ. వివరాల్లోకి వెళితే మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన సత్యనారాయణ మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదర్శంగా తీసుకొని నిరుపేదల కండగా ఉంటున్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, అవసరంలో ఉన్నవారికి చేయూతనివ్వడం, సేవా కార్యక్రమాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు ఇటీవల తన స్వగ్రామమైన చందాయిపేటలో పి వి కే కన్స్ట్రక్షన్ పేరుతో సుమారు రూ.2 లక్షల సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఆటపరికరాలు, స్కూల్ బ్యాగులు, యూనిఫాంలను పంపిణీ చేశారు. విద్యార్థుల్లో చదువుతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సత్యనారాయణ తెలిపారు. ఇదే కాకుండా మల్కాజిగిరి, గౌతమ్‌నగర్ తదితర ప్రాంతాల్లోనూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఆలయాల అభివృద్ధికి సహకరించడంతో పాటు పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. అనూహ్యంగా కుటుంబ పెద్దలను కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సైతం తనవంతుగా ఆర్థిక సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అనుచరుడిగా రాజకీయ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. రాజకీయాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్న ఆయనను పలువురు అభినందిస్తున్నారు.

# ప్రశాంత్ నగర్ గణనాథ మండపంలో మహా అన్నసమారాధన...

### చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ...



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణనాథ మండపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మహా అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా 2500 మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 17 మొదలు అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చింతకింది గోవర్ధన్ గౌడ్ తెలిపారు. ఈ క్రమంలోనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించానని అన్నారు. ఆదర్శ్ నగర్ కాలనీ, లింగంపల్లి రేయిన్ ట్రీ కమ్యూనిటీ, గోపి నగర్ బజరంగ్ యూత్ గణనాథ మండపాల వద్ద వెయ్యి మంది చొప్పున ఇప్పటికే అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉత్సాహంగా పూర్తి చేశామన్నారు. ప్రశాంత్ నగర్ కాలనీ గణనాథ మండపం వద్ద 2500 మందికి పైగా అన్న ప్రసాద వితరణకు అవకాశం కల్పించిన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పరిసర కాలనీల ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాదాపూర్ శిల్పారామంలో 'గుజరాత్ హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఉత్సవ్ 2026'.....




**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** మాదాపూర్ శిల్పారామంలో గుజరాత్ హస్తకళల ఉత్సవం ప్రారంభం కానుంది. గుజరాత్ ప్రభుత్వ పరిశ్రమలు మరియు ఖనిజాల శాఖకు చెందిన ఇండస్ట్రియల్ ఎక్స్‌టెన్షన్ కాటేజ్ (ఇండెక్స్-సి) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 4, 2026 వరకు "గుజరాత్ హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఉత్సవ్ 2026" నిర్వహిస్తున్నారు. దఈ ఎగ్జిబిషన్ లో బంధని, పటోలా చీరలు, అజ్రాక్ బ్లాక్ ప్రింట్ చీరలు, అద్దాలతో తయారు చేసిన గృహోపకరణాలు, చెక్క బొమ్మలు, పూసలతో తయారు చేసిన వస్తువులు, డ్రెస్ మెటీరియల్స్ తదితర చేనేత, హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. హైదరాబాద్ మరియు పరిసర ప్రాంతాల కళాభిమానులు ఈ ప్రదర్శనను సందర్శించి గుజరాత్ గొప్ప కళా సంప్రదాయాలను ఆస్వాదించాలని, ఉత్పత్తులను కొనుగోలు చేసి గ్రామీణ కళాకారులను ప్రోత్సహించాలని నిర్వాహకులు కోరారు.

# మసీద్ బండ 100 ఫీట్ల రోడ్డు విస్తరణకు అంగీకార పత్రాల పంపిణీ....



**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీద్ బండ 100 ఫీట్ల రోడ్డు విస్తరణలో భాగంగా స్థలాలు, భవనాలు కోల్పోతున్న వారికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అంగీకార పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ లు ప్రసిద్ధ, సుష్మ, హబీబా, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, మారబోయిన రాజు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. మాస్టర్ ప్లాన్ లో 120 ఫీట్లు ఉన్నా తన ప్రత్యేక చొరవతో 100 ఫీట్లకు గ్రామస్థులు అంగీకరించారని తెలిపారు. స్థలాలు కోల్పోతున్న వారిని స్వచ్ఛందంగా ఒప్పించామని, వారందరికీ న్యాయం జరిగేలా వారం రోజుల్లో టీడీఆర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న మసీద్ బండ రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని, ఈ రోడ్డు విస్తరణతో ట్రాఫిక్ కష్టాలు తొలగి, తారా నగర్, అంజయ్య నగర్ ప్రజలకు కూడా ప్రయోజనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. టీడీఆర్ పూర్తయ్యాక వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.



# బజరంగ్ యూత్ గణేష్ లడ్డూకు రికార్డు ధర

### రూ.2.30 లక్షలకు దక్కించుకున్న కౌకుంట్ల అనూష--శరత్‌రెడ్డి దంపతులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ కాలనీలో బజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూ వేలం గురువారం అట్టహాసంగా జరిగింది. వేలంలో గణేష్ లడ్డూకు ఏకంగా రూ.2 లక్షల 30 వేల రికార్డు ధర పలికింది. పట్టణానికి చెందిన కౌకుంట్ల అనూష--శరత్‌రెడ్డి దంపతులు రూ.2.30 లక్షలకు గణేష్ లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. దీంతో వరుసగా మూడోసారి గణేష్ లడ్డూను దక్కించుకున్న ఘనతను వారు సొంతం చేసుకున్నారు. అదేవిధంగా విఘ్నేశ్వరుని ధనలక్ష్మి మాలను రూ.1.71 లక్షలకు మంచుకొండ శోభారాణి--చంద్రశేఖర్ దంపతులు, ఆపిల్ కలశాన్ని రూ.70 వేలకు సారంగా అర్చన--శివకుమార్ దంపతులు వేలంలో దక్కించుకున్నారు.. వేలం కార్యక్రమంలో కాలనీవాసులు, బజరంగ్ యూత్ సభ్యులు మంచుకొండ చంద్రశేఖర్, బాలస్వామి, మాకం సాయిబాబు, గుత్తి శేఖర్, శరత్‌రెడ్డి, గోరటి గిరి, చంద్రమౌళిగౌడ్, చందునాయక్, శంకర్, హరీష్, శేఖర్, రాహుల్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా గణేష్ లడ్డూ వేలం

### గణనాథుడి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న మైనార్టీ నాయకుడు ఫారూక్ బాయ్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కులమతాలకు అతీతంగా భక్తి భావంతో గణేష్ లడ్డూ వేలం నిర్వహించిన సంఘటన కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో చోటుచేసుకుంది. కాలనీలో టీం వారియర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాటలో మైనార్టీ నాయకుడు ఫారూక్ బాయ్ పాల్గొని లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కులమత భేదాలకు అతీతంగా గణేష్ ఉత్సవాల్లో పాల్గొని లడ్డూ వేలంలో భాగస్వామ్యం కావడం సోదరభావానికి ప్రతీకగా నిలిచిందని స్థానికులు పేర్కొన్నారు. గణనాథుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీం వారియర్స్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

